లోంచి చూసింది పోలీసులు మధ్య నాగరాజు ఏదో అడుగుతున్నారు యింతలో పెరుమాళ్ళు అక్కడికి వెళ్ళేడు ఏమీ తెలియని వాడిలా నమస్కారం పెట్టి నిల బడ్డాడు

'ఈ వ్యాపారం ఎవరిదండి? వీడెవడు?' అడిగాడు యినస్పెక్టరు

'వీడు మా యింట్లో నౌఖరు వీడి పెళ్ళాం చిన్నప్పట్నుంచి మా యింట్లో పెరిగింది అందుకని యిక్కడే ఒక పాక వేసుకోనిచ్చేం ఏం ఏంచేసేడు' అని అడిగేడు అమాయకంగా వారేదో చెప్పేరు

'హారినీ! యిది ఎప్పట్నుంచిరా, డబ్బు లేకపోతే నన్నడగాలి గాని యిదేం పనిరా కాగా నా యింట్లోనే పెట్టేవ్!' ఈ మాట లెవరివో అర్థం కాలేదు రత్నం వసారాలోనే కుప్పగా కూలిపోయింది వాళ్ళు నాగరాజును తీసుకెళ్ళిపోయేరు నెమ్మదిగా రంగమ్మ వచ్చి 'అదేమిటే అలా పడి పోయావ్!' అంది లేచి రంగమ్మను గది లోకి తీసికెళ్ళి వివరం ఏడుస్తూ చెప్పింది

పెరుమాళ్ళు రత్నాన్ని పిల్చి 'ఇదేం పెద్ద విషయం కాదు బెంగపెట్టుకోకు నాగరాజు రెండు రోజుల్లో వచ్చేస్తాడు మనదింకా కొత్త కదా గాడిలో పడలేదు' అంటూ వికటంగా నవ్వాడు

రంగమ్మ పెరుమాళ్ళుని గదిలోకి పిల్చి ఏడుస్తూ రోషంగా 'అది నాకు తల్లి బిడ్డకు చేసినట్టు చాకిరీచేస్తోంది దాని ఋణం తీర్చలేనిది ఏమిటీపని అబ్బాయిని వెంటనే తీసుకురండి' అంది పెరుమాళ్ళు వెళ్ళిపోయాడు.

రత్నానికి ఈ పరిసరాలపై అసహ్యం కలిగింది యిన్నాళ్ళూ రంగమ్మకోసం ఆమె సేవకోసం ఏదో అనుభూతిలో అక్కడ ఉండి పోయింది ఏది ఏమైనా యింక ఆ పరిధిలో నూతిలో కప్పలా ఉండే కంటే, బయటికి వెళ్ళి తన భర్తని తను తెచ్చుకోవాలనే జిజ్ఞాస కలిగింది నాగరాజు రాందే, అతనికి చెప్పందే దీనికి పరిష్కారం లేదు అతని రాకకై ఎదురు చూస్తోంది.

నాలుగు రోజులకి పెరిగిన గడ్డం, పీక్కుపోయిన కళ్ళతో నాగరాజు దొంగలా వచ్చి యింట్లో ఒక మూల కూచున్నాడు రత్నం ఆశ్చర్యంగా చూచింది నాగరాజు మాట్లాడలేదు చీకటి తెరల్లో రత్నం ముఖంలో కన్నీటి చారలు కన్పడుతున్నాయి. నాగరాజు సిగ్గుతో ఏడ్చేడు 'యిదివరకైతే తను ఒంటరి మనిషి యిప్పుడు యిద్దరు అప్పుడు ఎక్కడికి వెళ్ళి వచ్చినా ఎవరికీ సమాధానం చెప్పనక్కర లేదు యిప్పుడు ' ఈ విధంగా ఆలోచించి ఉద్రేకంగా 'రత్నం! యిక్కణ్ణుంచి వెళ్ళిపోదాం కష్టంచేసి—సంపాదిద్దాం జరిగింది మర్చిపో మరింకేమీ అనక ' అన్నాడు ఆ తర్వాత యిద్దరూ చల్లగా హాయిగా ఉన్నాయి చంద్రుడు బయట పడ్డాడు అంతా వెన్నెలతో మెరుస్తోంది

ప్రొద్దున్నే నెమ్మదిగా రంగమ్మగదిలో అడుగు పెట్టింది రత్నం రంగమ్మ ప్రశాంతంగా పడుకుని ఉంది అలికిడికి నెమ్మదిగా కళ్ళు తెరిచి 'కాస్త మందిస్తావా?' అంది నెమ్మదిగా మందిస్తూ 'అమ్మా, నేను వెళ్ళిపోతాను' అంది 'ఎక్కడికే మతికాని పోయిందా ' అంటూనే దగ్గుతూ వాలి పోయింది రంగమ్మ పెరుమాళ్ళు పూజ పూర్తిచేసి యివతలికి వచ్చి 'ఏం జరిగింది' అని, రంగమ్మని చూసి డాక్టరుకోసం వీధిలో ఎవర్నోపంపి లోపలికొచ్చాడు వచ్చేటప్పటికి యింకేమీ వద్దన్నట్టుగా చేతులూపి రత్నం బుగ్గలు నిమిరి శాశ్వతంగా నిద్రపోయింది యిన్నేళ్ళుగా నిద్రకోసం పోరాడిన రంగమ్మ.

చేసిన పాపాల ఫలితమా అన్నట్టు పది రోజులకి రంగమ్మకోసం వెళ్ళి పోయాడు పెరుమాళ్ళు వ్యవహారమంతా చిదంబరంపైన పడింది యిద్దరికీ యథా విధిగా కర్మ కాండలు జరిపించి చిదంబరం, ఆస్తి వ్యవహారాలు అన్నీ తేల్చి ఒక పక్కకి తీసుకువచ్చాడు రత్నం నాగరాజులకి యివి అప్పచెప్పాలనే కోరిక కూడ అతనికి వచ్చింది కాని అప్పుడే తెలిసింది పెరమాళ్ళుకి యింకా మిగిలిన చరిత్ర

రత్నాన్ని పిలిచి 'నువ్వూ, నాగరాజూ ఎలాగూ వెళ్ళిపోతున్నారు కదమ్మా. నా సామాను కూడా సర్దుకోనియ్యండి నేనూ వచ్చేస్తున్నాను' అన్నాడు

'యింకా మీరెక్కడికి వెళ్తారు అర్థోక్తిలో ఆగి పోయింది రత్నం

'రైలుకు వీలయినప్పుడు నువ్వూ నాగరాజూ శ్రీరంగపురం రండి' అంటూ తన చిరునామా యిచ్చి లోపల గదిలోకి చూపించాడు

ఆగదిలో నలభై ఏళ్ళ స్త్రీ ఎనిమిదేళ్ళ పిల్లవాడు ఉన్నారు పెరుమాళ్ళు ఫొటోకేసి చూపించి 'నాన్నకి దణ్ణం పెట్టు బాబు, అంటోందా స్త్రీ మిగిలిన ముగ్గురూ ఒకే రైలుకివెళ్ళి పోయారు. ●



'వర్షం పడడానికి నువ్వుచేసే ప్రార్థన ఇహనైనా ఆపు చేస్తావా?